మొదటి పేజీ తరువాయి

## నేపాల్‌లో ఏపీ యాత్రికులు..
# రంగంలోకి దిగిన మంత్రి లోకేశ్

## భక్తులతో కిటకిటలాడుతున్న తిరుమల..
# సర్వదర్శనానికి 24 గంటల సమయం

## తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో హెల్ప్‌లైన్!

## ఆ భారత్ వ్యతిరేక కూటమిలో చేరాల్సిందే..!
# బంగ్లాదేశ్ లో తీవ్ర ఒత్తిడి..!

**భారత్ కు బంగ్లా మరో షాక్..! పాక్ కూటమిలోకి నాలుగో దేశంగా..!**

## నేపాల్‌లో చిక్కుకున్న 23 మంది తెలంగాణ వాసుల గుర్తింపు

**ప్రత్యేక హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్**

## జగన్ హయాంలో సాగునీటి
# ప్రాజెక్టుల ధ్వంసం: అచ్చెన్నాయుడు

# నైపుణ్యమే భవిష్యత్తుకు బాట..

**దిగ్గీ ఒక అద్భుత మార్గం..!**

# కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి: జగన్‌కు కాల్వ శ్రీనివాసులు హితవు

మొదటి పేజీ తరువాయి



# మీర్ ఆలం చెరువుకు కొత్త సొబగులు

మొదటి పేజీ తరువాయి

**ఐలాండ్లకూ కొత్త రూపు**

**జూ పార్కుతో సమగ్ర పర్యాటక అనుసంధానం**

**సస్పెన్షన్ బ్రిడ్జి పనుల్లో 50 శాతం పురోగతి**



# SCO సదస్సుకు ప్రధాని మోదీ- పుతిన్‌తో కీలక భేటీ- భారత్, రష్యా సంబంధాలపై చర్చ

మొదటి పేజీ తరువాయి



**ముందుగా ఉజ్బెకిస్థాన్‌కు మోదీ**

**దాదాపు 100 కోట్ల డాలర్ల వాణిజ్యం, పెట్టుబడులు**

**'వికసిత్ భారత్-2047'పై చర్చ**

# ఆపరేషన్ సిందూర్‌లో చైనా పాత్రపై గందరగోళం'- మాజీ జనరల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు

మొదటి పేజీ తరువాయి

**'చైనా పాక్‌కు అన్ని విధాలా సహకరించింది'**

**'చైనా స్వైపింది ఉండటం సహజమే'**



**ఉపగ్రహ చిత్రాలపై చౌహాన్ వివరణ**

# నేపాల్ వరద విధ్వంసం- 359కి చేరిన మృతుల సంఖ్య- 288 మంది భారతీయులు గల్లంతు



# వడ్డెరలకు పెద్దపీట వేసింది టీడీపీనే..

అనంతపురం, ఆగస్టు 27 అనంత సూర్య : వడ్డెర కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా రాష్ట్రంలోని వడ్డెర ప్రజానీకం ఎన్నో పోరాటాలు చేసిందని, దీని ఫలితంగానే దలవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కిందని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ళ మురళి పేర్కొన్నారు. గురువారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డరులకు రాజ్యాధికారం కావాలని, చట్టసభల్లో అవకాశం కల్పించాలని.. ఎన్నో ఏళ్ల నుండి తన పోరాటం కొనసాగిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలకు, వడ్డెర కులస్తులకు తెలిసిందేనన్నారు. అయితే ఈ పోరాటాల ఫలితంగానే దలవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కేటాయించడం జరిగిందని, రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వడ్డేరులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కోసం ఎంతో మంది వడ్డెర కులానికి చెందిన ఆశావహులు ఉన్నప్పటికీ ఆ పదవి వడ్డెర మహిళకు చట్టసభల్లో అవకాశం కల్పించారన్నారు. వడ్డెర సంఘంలో కొంత మంది నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు



సమావేశాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా రమాదేవికి తామే పదవి ఇప్పించామనడం హాస్యాస్పదమన్నారు. ఇలాంటివి మానుకోవాలని సూచించారు. రమాదేవి రాజకీయ రంగప్రవేశానికి తానే ముఖ్య కారణమని 2021 సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో మాట్లాడి అనంతపురం కార్పొరేషన్ 47వ డివిజన్ కార్పొరేటర్‌గా తెలుగుదేశం పార్టీ నుండి అవకాశం కల్పించారన్నారు. అయితే స్వల్ప మెజారిటీతో ఆమె అప్పుడు ఓటమి చెందిందని, ఇది అందరికీ తెలిసిందేనన్నారు. అనంతరం రమాదేవికి డివిజన్ అంగన్వాడి అధ్యక్షురాలిగా, యూనిట్ ఇన్చార్జిగా అప్పట్లో పదవి ఇప్పించామని గుర్తు చేశారు. రమాదేవి కూడా అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేసిందని అభినందించారు. ఇవన్నీ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి చొరవతోనే జరిగాయని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు, ఎన్నో కార్యక్రమాలు చేసి వడ్డెర కులాన్ని వెలుగులోకి తెచ్చింది తానేనని, ఇది అందరూ గమనించాలని కోరారు. అనేక పోరాటాల వల్లనే వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్‌తో పాటు మరెన్నో పదవులు కులానికి లభించాయన్నారు. వడ్డెర కులస్తులకు రాజకీయంగా, రాజ్యాంగ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, మంత్రి నారా లోకేష్‌ను పలుమార్లు కోరానని గుర్తు చేశారు. రమాదేవికి ఎమ్మెల్సీ పదవి రావడం పట్ల తాము కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నామని, ఆమెతో కలిసి పని చేయడానికి కులం అభివృద్ధి కొరకు కృషి చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. మనమందరం కలిసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం, వడ్డెర కులం అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగనమల పీట్ల రవీంద్ర, వల్లెపు కృష్ణ, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో...

# గ్యాస్ మునీషన్ నిల్వలు, పనితీరుపై ఎస్పీ సమీక్ష

అనంతపురం క్రైం ప్రతినిధి, ఆగస్టు 27 అనంత సూర్య : జిల్లా పోలీసుశాఖ వద్ద అందుబాటులో ఉన్న గ్యాస్ మునీషన్, వాటి నిల్వ సామర్థ్యం, పని తీరు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ జగదీష్ గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో భద్రపరిచిన బాష్పవాయు నిల్వలను, సంబంధిత పరికరాలను స్వయంగా పరిశీలించారు. అత్యవసర పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు గుంపులను అదుపు చేసేందుకు ఉపయోగించే గ్యాస్ బుల్లెట్లు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) రసాయన పరికరాలను వేరు చేయాలని, ఆధునిక సాంకేతికతతో కూడిన నిల్వలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.



సిబ్బందికి ఈ పరికరాల వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలని, సమయానుకూలంగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ సమీక్ష సాగింది. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సిఐలు, ఆరఐలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే '30 యాక్ట్'

# ఇన్‌ఛార్జ్ రూరల్ డీఎస్పీ చంద్రశేఖర్

అనంతపురం క్రైం ప్రతినిధి, ఆగస్టు 27 అనంత సూర్య : అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఈనెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 26వ తేదీ వరకు (నెల రోజుల పాటు) 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఇన్‌ఛార్జ్ అనంతపురం రూరల్ డీఎస్పీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదేశాల ప్రకారం రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ముందస్తు అనుమతి



లేకుండా ఎలాంటి ధర్నాలు, ధర్నా చౌక్‌లు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, మైకులు ఉపయోగించే కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు చేపట్టినా.. చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు, ప్రజాసంఘాలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని డీఎస్పీ కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా 25 నూతన ఫైర్ ఇంజన్లు ప్రారంభం...

# నూతన ఫైర్ ఇంజన్ ప్రారంభంలో మంత్రి సవిత

పెనుకొండ, ఆగస్టు 27:( అనంత సూర్య) : ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యవసర సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణంలో రూ. 75 లక్షల విలువైన నూతన అధునాతన ఫైర్ ఇంజన్‌ను మంత్రి సవితప్రారంభించారుఈ సందర్భంగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి సేవలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 నూతన ఫైర్ ఇంజన్లను ప్రారంభించడం శుభ పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ ఫైర్ ఇంజన్ ద్వారా పెనుకొండ నియోజకవర్గంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు



అవకాశం కలుగుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో సకాలంలో స్పందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి సవిత అన్నారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం అత్యవసర సేవలను మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి సూచించారు. నూతన ఫైర్ ఇంజన్ పెనుకొండ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జాతీయ సదస్సులో డాక్టర్ బత్తుల అశోక్ కుమార్



అనంతపురం, ఆగస్టు 27 అనంత సూర్య : తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు, పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అన్నమయ్య సంకీర్తనలు - శ్రీ వెంకటేశ్వర వైభవం" అన్న అంశంపై ఆగస్టు 27, 28 తేదీలలో జాతీయ సదస్సును నిర్వహిస్తున్నారు. మొదటిరోజు రెండవ సదస్సులో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పోస్ట్ డాక్టరల్ ఫెలో డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ పాల్గొని "శ్రీ వేంకటేశ్వరుని పై అన్నమయ్య మధుర భక్తి సంకీర్తనావళి" అనే అంశం పై సమర్పణ చేశారు. ఇందులో శ్రీవెంకటేశ్వర స్వామిపై అచంచల భక్తి భావంతో అన్నమయ్య స్వరపరిచిన సంకీర్తనలు విశిష్టమైనవని, వాటిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా అన్నమాచార్య ప్రాజెక్టు విశేషమైన సేవలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా సెమినార్ కన్వీనర్ డాక్టర్ కే ఈశ్వర్ బాబు, నిర్వాహకులు కలిసి డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ కు శాలువా కప్పి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఎమ్మెల్సీ రమాదేవికి స్వాగతం పలికిన జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ

అనంతపురం, ఆగస్టు 27:( అనంత సూర్య ) : ఎమ్మెల్సీగా ఎన్నికై జిల్లా పరిషత్ సర్వసభ్య ఆవేశానికి తొలిసారి జెడ్పీకి వచ్చిన దళవాయి రమాదేవికి జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు..



# రైతుల కంది పంటను పరిశీలించిన మంత్రి సవిత

పెనుకొండ, ఆగస్టు 27 : (అనంత సూర్య) : రొద్దం మండలం




కందుకుర్లపల్లి గ్రామానికి వెళ్లే సమీపంలో రైతులు సాగు చేస్తున్న కంది పంటను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా పొలంలో పంట పరిస్థితిని పరిశీలించిన మంత్రి రైతులతో మాట్లాడి కంది సాగుకు చేసిన పెట్టుబడి, విత్తనాలు, ఎరువులు, సాగునీటి సౌకర్యం, పంట దిగుబడి అంచనా, మార్కెట్ ధరలు తదితర వివరాలను అడిగితెలుసుకున్నారు. రైతుల నుంచి పంట సాగులో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్న మంత్రి, రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, అవసరమైన వ్యవసాయ సౌకర్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ జాగృతి - డ్రగ్స్ రహిత భారత్ పై అవగాహన



ఉరవకొండ : ఆగస్టు 27 (అనంత సూర్య): మహాజన సామాజిక అభ్యుదయ సమాజ్ (ఎమ్మెస్ పిఎస్ ), మహాజన విద్యార్థి సంఘం (ఎం వి ఎస్ ) ఆధ్వర్యంలో "సమాజ జాగృతి--డ్రగ్స్ రహిత భారత్" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉరవకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి నుంచి యువతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు, విద్యార్థులు, యువత సహకరించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 23న అనంతపురంలో నిర్వహించనున్న "సమాజ జాగృతి - డ్రగ్స్ రహిత భారత్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు, మాజీ సర్పంచ్ జగదీష్, ఆనందరాజు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.




# నమ్మకం కోల్పోతున్న ఎడిఫై..!

- నిబంధనల విరుద్ధంగా రూ.లక్షల్లో ఫీజులు
- సత్తాలేని విద్యతో స్వచ్ఛందంగా మరో పాఠశాలకు విద్యార్థులు
- దృష్టి సారించని విద్యాశాఖ
- నేతల పలుకుబడితో యాజమాన్యం బరితెగింపు

**అనంతపురం, ఆగస్టు 27 అనంత సూర్య :**

కుక్క తోక వంకరే.. అని పెద్దలు ఊరికే అనలేదు. దానికి ఏ స్థానం ఇచ్చినా.. బుద్ధి మారదని చెప్పక తప్పడం లేదు. పాఠశాల పేరును చూసి, ఫీజు ఎంతైనా పర్వాలేదు అన్నట్లు ఎంతో నమ్మకంతో ఎందరో తల్లిదండ్రులు వారివారి పిల్లలను అందులో చేర్పించారు. ఆ తర్వాతే అర్థమైందట చాలా మందికి 'పైన పటారం.. లోన లొటారం' అన్నట్లుగా విద్యా నిబంధనలను ధిక్కరించి ధనాశతో రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేసే దానిపై ఉన్న శ్రద్ధ.. విద్యా బోధనలో లేదనే విమర్శలను మూట కట్టుకునే స్థాయికి చేరిపోయింది. ఆ పాఠశాల ఏదో కాదు.. అనంత నగరంలోని ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటిగా పేరు పొందిన ఎడిఫై పాఠశాలపై తల్లిదండ్రుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నమ్మకం కోల్పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల వసూలు:**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అదనపు ఫీజులు, ఇతర పేర్లతో అధిక మొత్తంలో డబ్బు గుంజుతున్నారని పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక 7వ తరగతికే రూ.4 లక్షలకు పైగా వసూలు చేస్తున్నారని, ఇదే విషయం విద్యాశాఖ అధికారులకు కూడా తెలుసని, అయినా కొన్ని రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆ పాఠశాలపై చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారని తెలిసింది.

**నాణ్యత లేని విద్య :**

ఇంత భారీ ఫీజులు వసూలు చేస్తున్నా.. సత్తా ఉన్న విద్య అందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విసిగిపోయిన పలువురు విద్యార్థులు స్వచ్ఛందంగా టీసీ తీసుకుని మరో పాఠశాలలో చేరుతున్నట్లు సమాచారం.

**విద్యాశాఖ మౌనంపై రాజకీయ వత్తిళ్లే కారణమా ?**

ఇంత జరుగుతున్నా.. జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందింది.. ఫీజుల వివరాలు, విద్యా ప్రమాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు బదిలీ ధ్రువపత్రాలు తీసుకెళ్లిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# పలుపాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన అర్జెడి లింగేశ్వర్ రెడ్డి



వలేటివారిపాలెం ఆగస్టు 27 (అనంత సూర్య) : మండలంలోని పలు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారులతో కలిసి అర్జెడి బి. లింగేశ్వర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పా-ఠశాల పోకూరు,కేజీబీవీ పాఠశాల నందు మధ్యాహ్న భోజన పథకం ను చూసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్ చుండి మరియు జిల్లా పరిషత్ పాఠశాల వలేటివారిపాలెం ను ఆకస్మిక తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన మరియు నాణ్యమైన భోజనం వడ్డించాలని తెలిపారు. పాఠశాల మరియు వంటి గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అర్థ-మయ్యేలా బోడించాలని ఉపాధ్యాయులకు చూసించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పీ మాల్యాద్రి రెడ్డి, ఏ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

# అర్ధంతరంగా ఆగిన ప్రభుత్వ ఇళ్లను సకాలంలో నిర్మించుకోండి



పుట్టపర్తి,: ఆగస్టు 27:( అనంత సూర్య): అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ గృహం మంజూరు చేయడంతో పాటు, ఇప్పటికే మంజూరై అర్ధంతరంగా ఆగిపోయిన ఇళ్లను సకాలంలో పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం హౌసింగ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, అర్ధంతరంగా నిలిచిపోయిన ఇళ్ల వివరాలపై అధికారులతో ఎంఎల్ఏ చర్చించారు. పుట్టపర్తి ప్రాంతంలో రాబోయే రోజుల్లో భారీ స్థాయిలో పరిశ్రమలు, పెట్టుబడులు రావడం ద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ రావడం ఈ ప్రాంతానికి గొప్ప వరమని, దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే ఆమడగూరు మండలంలో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కావడం ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, పుట్టపర్తి నియోజకవర్గంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని చెప్పారు. రాబోయే రోజుల్లో పుట్టపర్తి నియోజకవర్గ రూపురేఖలు పూర్తిగా మారడం ఖాయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు ప్రవల్లిక ,టీడీపీ నాయకులు ఉమాపతి, అంబులెన్స్ రమేష్, సుధాకర్ , సిబ్బంది, హౌసింగ్ లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆ కాంట్రాక్టర్లపై మీకెందుకు.. అంత ప్రేమ?

- జడ్పీ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- 4పంచాయతీల్లో తాగునీటి పనులను వెంటనే పూర్తి చేయాలన్న దగ్గుపాటి
- వైసీపీ సభ్యుల ప్రశ్నలకు ధీటుగా సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- కూటమి ప్రభుత్వం అన్ని సమస్యలపై చిత్తశుద్ధిగా ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

***అనంతపురం, ఆగస్టు 27 అనంత సూర్య :***

రెండేళ్లుగా పనులు చేయకున్నా.. ఎందుకు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోలేదని.. ఆ కాంట్రాక్టర్లపై మీకు ఎందుకు అంత ప్రేమ అని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. నాలుగు పంచాయతీలలో ఉన్న తాగునీటి సమస్యలను ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండేళ్లుగా పనులు చేయకున్నా.. ఎందుకు కాంట్రాక్టర్లను తొలగించలేదని ఈ విషయంపై ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అధికారులు వివరించినా.. రెండేళ్లుగా ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆ కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారికి పనులు అప్పజెప్పి పూర్తయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు సభలో వైసీపీ నాయకులు గందరగోళం సృష్టించడానికి ప్రయత్నించగా.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దీటుగా స్పందించారు. ఇందులో ముఖ్యంగా హెచ్చెల్సీ, హంద్రీనీవా కాలువల నుంచి వచ్చే నీటిని.. సాగుకు ఇవ్వాలని వైసిపి నాయకులు డిమాండ్ చేయగా, ఈసారి సూపర్ ఎల్-నినో ప్రభావం ఉండటం వలన కేవలం తాగునీటికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఏ రోజైనా హంద్రీనీవా, హెచ్చెల్సీ కాలువల గురించి పట్టించుకున్నారా ! అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవాకు ప్రత్యేక విధులు కేటాయించారని పేర్కొన్నారు. అలాగే జడ్పిటిసి, ఎంపీటీసీలు అలవెన్స్‌లు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని తప్పుపట్టే ప్రయత్నం చేశారు. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటుగా స్పందించారు. గత సమావేశాల్లో మీరు ఈ విషయాన్ని చెప్పి ఉంటే.. కచ్చితంగా ఇప్పటికే వాటిని చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేదన్నారు. అప్పుడు చెప్పకుండా ఇప్పటికిప్పుడు ఏదో జరిగిపోయిందన్నట్టుగా చెప్పడం ఏంటని నిలదీశారు. అలాగే గత ప్రభుత్వంలో వీటి గురించి ఏరోజైనా నిలదీశారా ? అని సభ్యులను ప్రశ్నించారు. వసతి గృహాలు పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయంటూ.. వైసీపీ నాయ కులు చెప్పగా, మంత్రి నారా లోకేష్ వచ్చిన తర్వాతే విద్యా శాఖ లో అనేక మార్పులు వచ్చాయని, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో పిల్లలు చేరుతున్నారన్నారు.

ఎక్కడ ఏ సమస్య ఉన్నా.. మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమాధానం ఇచ్చారు.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో జీఎంఏ ఫౌండర్ చైర్మన్ పెద్ది వెంకట్ భేటీ



హైదరాబాద్, ఆగస్టు 27 :(అనంత సూర్య ) : మున్నూరు కాపు సమాజం, జీఎంఏ కార్యక్రమాలపై గంటపాటు విస్తృత చర్చ హైదరాబాద్, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (+పీూ) ఫౌండర్ చైర్మన్ పెద్ది వెంకట్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాదాపు గంటపాటు ఇరువురి మధ్య వివిధ అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ కార్యకలాపాలు, మున్నూరు కాపు సమాజానికి సంబంధించిన అంశాలు, సమాజ అభివృద్ధి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర విషయాలపై చర్చించినట్లు సమాచారం. సమాజానికి సంబంధించిన పలు అంశాలను పెద్ది వెంకట్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ సందర్భంగా రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ, పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నట్లు సమాచారం. సమావేశం అనంతరం పెద్ది వెంకట్ మాట్లాడుతూ.. "కమిషనర్ రంగనాథ్‌తో దాదాపు గంటపాటు ఎంతో ఆత్మీయంగా, నిర్మాణాత్మకంగా చర్చ జరిగింది. ఆయన నిరాడంబరత, సింప్లిసిటీ, డౌన్ టు ఎర్త్ స్వభావం ఎంతో ఆకట్టుకున్నాయి" అని తెలిపారు. జీఎంఏ తరపున సమాజ అభ్యున్నతి, ఐక్యత, యువతకు అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాలపై మరింత దృష్టి సారించనున్నట్లు పెద్ది వెంకట్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన ఎమ్మెల్సీ రమాదేవి దంపతులు

**అనంతపురం, ఆగస్టు 27 అనంత సూర్య :**



గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సారి అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి, ఆమె భర్త టీడీపీ నాయకులు దలవాయి వెంకటనారాయణలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405